# ప్రధాన నాయికగా పనికిరాదా?



"ఎంత డబ్బయినా పర్వాలేదు. ఆ పాటకి ఛార్మినే కావాలి" అన్నాడు నిర్మాత బెల్లంకొండ సురేష్. ఆయన నిర్మించిన 'భలే దొంగలు' చిత్రంలో ఒక స్పెషల్ సాంగ్ ఉంది. హిందీ వెర్షన్ 'బంటీ ఔర్ బబ్లీ'లో ఆ పాటను ఐశ్వర్యారాయ్ చేసింది. తెలుగు వెర్షన్‌లోని ఆ పాటలో ఛార్మి మెరుపులు, విరుపులు ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకున్నాయి. ఛార్మి పట్ల సురేష్‌కున్న నమ్మకం అలాంటిది.

ఒక పంజాబీ అమ్మాయి హైదరాబాద్‌కి వచ్చి, తన మాతృభాషకాని తెలుగులో నటించేందుకు అవకాశాలు పొంది, కొన్ని చిత్రాలలో తనే ప్రధాన పాత్ర ధరించి, తెలుగమ్మాయి మాదిరిగా తెలుగు మాట్లాడటం నేర్చుకుని, మంచి పేరు సంపాదించుకున్నదంటే అందుకు కారణం ఆమె అందమూ, ఆమె నటనా సామర్థ్యమూ. నేటి తారల్లో ఛార్మిలాగా పాత్రను అర్థం చేసుకుని నటించేవాళ్లు చాలా తక్కువ. అయినా అందుకామెలో గర్వంకానీ, తృప్తికానీ లేదు. ఆమె గర్వమల్లా 'అనుకోకుండా ఒక రోజు', 'మంత్ర' సినిమాల్లో ఆమె నటనని విమర్శకులు తెగ మెచ్చుకోవడం!

# తక్షణ సత్యాగ్రహం

**చిన్నకథ**

-ఎస్. కనకలత

"ఏమిటో, మీ అమ్మకు ఎంత చెప్పినా వినదు. ఆవకాయలు, అప్పడాలు, వడియాలతో సహా ఆఖరికి ఈ రాత్రి భోజనంలో కలుపుకోవడానికి పాసిపోకుండా ఉండే పచ్చడి దగ్గర నుంచి అన్నీమూటలు, పొట్లాలు, సీసాలు, ఆ చాదస్తానికి తుదీ మొదలూ ఉండవు. ఈ కాస్త అరవై కిలోమీటర్ల ప్రయాణానికే బోలెడన్ని అంపకాలు. సూట్‌కేసు, బట్ట సంచి కాక, ఎనిమిదో పదో చిన్నా పెద్దా మూటలు.

అమ్మని అంటాడు గాని నాన్నకీ చాదస్తమే. రైలుకి దిగబెట్టినవాడు "క్షేమంగా వెళ్లమ్మా, ఇంటికి చేరగానే మీ ఇంటి పక్కనున్న ఎస్‌టిడి బూత్ నుంచి ఒక మాట చెప్పు" అంటే సరిపోతుంది కదా, ఈ సోది అంతా ఎందుకు?

పండగ వస్తుంది. పౌర్ణమి వస్తుంది. పుట్టిన రోజు వస్తుంది. తాతయ్యగారిదో నాయనమ్మ గారిదో తద్దినాలు వస్తాయి. ఇలా ఏడాదికి ఏడెనిమిది సార్లు రావలసే వస్తుంది. "ఇంకా నయం, మరీ దూరం ప్రాంతంలో కాకుండా ఇంతో అంతో దగ్గరలోనే ఉన్నావు. లేకపోతే మాకు ఇంకా ఎంత బెంగ పట్టేదో" అమ్మకి అమ్మ, నాన్నకి నాన్న ఆపేక్షలు కురిపిస్తారు.

అంపకాలన్నీ అయ్యే దాకా రైలు కూత వేయలేదు. అలా అనుకోకపోయినా, రైలు కూత వేసే దాకా అంపకాలు పూర్తవలేదు. కిటికీ లోంచి రైల్లోకి చేతులు రెండూ జాపి నా చేతులు రెండూ పుచ్చుకొని ముద్దులాడాడు నాన్న. రైలు కదిలాక మళ్లీ అన్నాడు. "అసలే పాసింజర్ బండి. ఎక్కేవాళ్లు, దిగేవాళ్లు, మధ్యలో పువ్వుల వాళ్లు, వేరుశనక్కాయ వాళ్లు కూర్చున్న మనిషిని కూర్చున్నట్టుగా ఉండనివ్వరు. నీకూడా వచ్చి దిగబెట్టాలనే ఉంది. కాని ఇవాళ ఆఫీసులో పని ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంది. శెలవు దొరకలేదు...." అంటూ రైలుతో కూడా కొంత దూరం నడిచి....." ఆ పప్పు మూట జాగ్రత్తమ్మా. ఇక్కడ గాయకంగా ఉందంటే నా స్నేహితుడు గుణుపూర్ నుంచి లారీ డ్రైవర్ ద్వారా పంపించిన కానుకలాంటి దినుసు."

నా పుణ్యాం పండి రైలు వేగాన్ని పుంజుకుంది. లేకపోతే నాన్న ఔటర్ సిగ్నల్ దాకా అలా ప్లాట్ ఫారం మీద నడుచుకుంటూ వచ్చేవాడే.

***

ఈరోజు ఈ పాసింజర్ బండికి వస్తున్నానని మా అత్తవారింటికి మొన్ననే కబురు వెళ్లింది. స్కూలు మేస్టారు ధర్మయ్యగారు మొన్న ఏదో పని మీద ఈ ఊరొస్తేనూ ఆయన ద్వారా వెళ్లింది ఆ కబురు. ఆయన సరీగా చెప్పరేమోనని ముందు జాగ్రత్త కోసమని ఓ చీటి మీద వివరాలు రాసి ఇచ్చాడు నాన్న. అది ఉత్తరం కాదు. కేవలం తేదీ, రైలు నెంబరుతో సహా వివరం. ఆ రైలు మా ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రైల్వే స్టేషన్‌కి చేరే టైము అంతే. ఆ చీటీని మా అత్తవారింట్లో ఇచ్చే ఉంటారు. మా ఆయన నన్ను రిసీవ్ చేసుకోవడానికి రైల్వేస్టేషన్‌కి రాలేడు గాని ఎవరినైనా పంపుతాడు. ఎందుకంటే నాతోపాటు పెద్దా చిన్నా సామానులు ఏడెనిమిది మించి ఉంటూనే ఉంటాయి.

అరవై కిలోమీటర్లు. పాసింజరు రైలు. ఎక్కే వాళ్లూ దిగే వాళ్లూ రద్దీగానే ఉంది. రైలు నడుస్తున్నప్పుడు వెనక్కి వెళ్లిపోయే చెట్లు, ఇళ్లు చూడాలా, నా సామాను మీదే దృష్టి పెట్టుకోవాలా తెలియని స్థితి. పుట్టింట్లో మూడు రోజులు గడిపి మళ్లీ నా ఇంటికి చేరుతున్న సందర్భంగా మనసులో కొంత ఉద్వేగం.

ఎలాగైతేనేం నేను రైలు దిగవలసిన స్టేషను వచ్చింది. కాదు కాదు రైలే ఆ స్టేషనుకి చేరింది. ఇంక రెండు మూడు నిమిషాలలో రైలు అక్కడికి

అయితే ఛార్మిలో ఒక వెలితి ఉంది. అగ్ర హీరోల సరసన ప్రధాన నాయికగా నటించే అవకాశాలు ఎక్కువ రాలేదని. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక హీరోయిన్ కెరీర్‌లో పైకెదిగిందంటే అందుకు కారణం హీరోలు, డైరెక్టర్లే. నేడు తమ సరసన హీరోయిన్ ఎవరుండాలో స్టార్ హీరోయే డిసైడ్ చేస్తున్నాడు. ఒక నటి శక్తి సామర్థ్యాలకు తగిన అవకాశమిస్తేనే ఆమె కెరీర్‌లో ఎదగడానికి అవకాశముంటుంది. ఎంత గొప్ప 'స్టార్' అయినా వరుసగా మూడు ఫ్లాపుల్లో కనిపిస్తే ఇక ఆ హీరోయిన్ కెరీర్ అధఃపాతాళానికే. హీరోలకి ఈ బాధ లేదు. వాళ్లు వరుసగా పది ఫ్లాపుల్లో నటించినా పదకొండో సినిమా కూడా వాళ్లకోసం కాచుకుని ఉంటుంది. దానికి నిదర్శనాలు కోకొల్లలు.

హీరోలు, డైరెక్టర్లు కోరుకునే ముంబై తారల్ని ఓసారి చూస్తే.. సరైన మొహాలు లేనివాళ్లు, సన్నివేశానికి తగ్గట్లు కాక మరో రకంగా హావభావాలు చూపించేవాళ్లు, భీభత్స రసానికి మాత్రమే పనికివచ్చే భయంకర మొహాల వాళ్లు ఎక్కువగా కనిపిస్తారు. అయినా వాళ్ల శక్తి సామర్థ్యాలకు మించిన పాత్రలు వాళ్లకి లభించడం వల్ల వాళ్ల పని చాలా బాగుంది. వాళ్లల్లో కొంత మంది ఒక్కో సినిమాకి కోటి రూపాయల దాకా పారితోషికం పొందగలుగుతున్నారు. దాదాపు పాతిక సినిమాల్లో హీరోయిన్ వేషం వెయ్యడానికి పనికొచ్చిన ఛార్మికి పెద్ద హీరోల సినిమాల్లో మాత్రం స్థానం దక్కడం లేదు.

కేవలం పదమూడేళ్ల ప్రాయంలో 'నీతోడు కావాలి' (2002) చిత్రం ద్వారా తెలుగు చిత్రసీమకు పరిచయమైన ఛార్మి మకాం అప్పట్నించీ హైదరాబాదే. కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన 'శ్రీ ఆంజనేయం' (2004) చిత్రం ఛార్మిలోని గ్లామర్ కోణంతో పాటు నటనా సామర్థ్యాన్నీ బయటపెట్టింది. యేలేటి చంద్రశేఖర్ రూపొందించిన 'అనుకోకుండా ఒకరోజు' చూసిన వాళ్లంతా ఛార్మిలో ఇంత చక్కటి నటి దాగున్నదా అని ఆశ్చర్యపోయారు. 'మంత్ర' సినిమా విజయం ఘనత ఛార్మిదనేవాళ్లే ఎక్కువ. ఆ సినిమాలో ఛార్మి కనిపించిన తీరు యువ ప్రేక్షకుల్ని గిలిగింతలు పెట్టింది. ఈమధ్య వచ్చిన 'మనోరమ'లోనూ ఆమె నటన విమర్శకుల ప్రశంసల్ని పొందింది. అందం, అభినయ సామర్థ్యం.. రెండింటిలోనూ నేటి అనేకమంది తారల కంటే ఛార్మి మిన్నగా కనిపిస్తుంది. అయినప్పటికీ అగ్రస్థాయి హీరోల సరసన ఆమెకు అవకాశాలు రాకపోవడం చిత్రమే. 'మాస్', 'అల్లరి పిడుగు', 'లక్ష్మీ', 'రాఖీ' వంటి అగ్ర నాయకుల చిత్రాల్లో ఆమె నటించినా, అవన్నీ రెండవ నాయిక పాత్రలే. ఆమె వయసు ఇంకా ఇరవై ఏళ్లే కాబట్టి రానున్న రోజుల్లోనైనా ఆమెకు క్రేజీ సినిమాల్లో ప్రధాన నాయిక అవకాశాలు వస్తాయనీ, తెలుగు ప్రేక్షకుల ఆదరాన్ని మరింత కాలం ఆమె పొందుతుందనీ ఆశించడంలో తప్పులేదు కదా!

**-బుద్ధి యజ్ఞమూర్తి**

---

చేరుతుందని అనిపించగానే నా పక్క సీటులో కూర్చున్న ఒక స్టూడెంటమ్మాయిని మంచి చేసుకొని నా మూటలన్నీ గేటు తలుపు దగ్గరకి చేర్చుకున్నాను.

మా పక్క ఇంటి రైతు ఆసామీ దగ్గర పనిచేసే కంబారి సన్యాసప్పుడు ప్లాట్ ఫారం ముందు చివరి నుంచి పరుగెత్తుకొచ్చాడు. సూట్‌కేసు, బట్టల సంచి, మూటలు, ఒకొటొకటీ అందుకున్నాక నేను దిగాను. రైలు కదిలింది.



సామానులన్నీ జాగ్రత్తగా లెక్కపెట్టుకొన్నాను. ఒకటి తక్కువ వచ్చింది.

ఆ ఒక్కటీ ఏమిటి అనేది తెలుసుకొనే సరికి గుండె నీరయిపోయింది.

ఒరిస్సాలోని గుణుపురం నుంచి అష్టకష్టాలు పడి మా నాన్న ఫ్రెండు లారీ డ్రైవరు ద్వారా పంపిన మూట. లారీ డ్రైవరు క్లీనరు చేత మా నాన్నకి కబురు పెట్టగా, మా నాన్న దేవుడా అంటూ ఎండలో నడుచుకుంటూ లారీల స్టాండ్‌కి వెళ్లి తెచ్చుకున్న మూట. పదికేజీల కంది పప్పు మూట.

***

మా ఆయన కందిపప్పు తెచ్చావా అని అడగడు.

అది కంది పప్పు మూట కాదు. మా నాన్న తనకి నా మీద కడుపు నిండా ఉండే ప్రేమ కట్టి ఇచ్చిన మూట.

ఒక్కసారిగా అంతా బంగారు రంగు చాయ గల గుణుపురపు కందిపప్పు పోగొట్టుకున్నందుకు నా మీద నాకే హీన భావం కలిగింది.

ఇంక కందిపప్పు వండుకుని తినగలనా? కందిపప్పు వెల్లుల్లి, జీలకర్ర కలిపి పచ్చడి చేసుకొని అన్నంలో కలుపుకొని నీరుల్లిపాయ నంచుకుంటూ తినగలనా? ఎంతో సువాసన చిమ్మే పులుసులో ఉడకబెట్టిన కందిపప్పు ముద్ద పోసి కలియబెట్టుకొని నా అత్తమామలకూ, మా ఆయనకూ ఆనందంగా వడ్డించగలనా?

మూడు పాళ్లు కందిపప్పు, ఒక పాలు శనగ పప్పు, ఒక పాలు పెసరపప్పు కలిపి వేయించి చక్కగా తిరగట్లో విసురుకుని తయారు చేసుకునే కందిగుండ అన్నంలో కలుపుకుని వంకాయ పులుసు పచ్చడి నంచుకుంటూ తినగలనా?

-ఇలా రకరకాల వేదనలతో ఆ రెండు కిలోమీటర్ల దూరం నడుచుకొని ఇల్లు చేరేసరికి శోష వచ్చినంత పని అయింది. మా అత్తగారు దిష్టి తీసి కుడికాలు ముందు మోపించి లోపలకి తీసుకెళ్లిందే గాని ఆవిడ నా వేదనని కొంచెం అర్థం చేసుకున్నట్లు తోచింది. చెమ్మగిల్లిన నా కళ్లని ఆప్యాయంగా ఒత్తి, ''ఏమ్మా, ఒంట్లో బాగుందా!'' అని పలకరించింది.

నేను కూడా నా కళ్లని నా చీర కొంగుతో తుడుచుకుని ఇంటి పై కప్పు మీదికి చూస్తూ రెండు చేతులూ జోడించి ఒక నమస్కారం పెట్టి చెప్పాను. ''అప్పుడెప్పుడో గాంధీగారు ఉప్పు సత్యాగ్రహం చేశారని, చేయించారని చదువుకొన్నాను. ఇవాల్టి నుంచి మనం అంతా పప్పు సత్యాగ్రహం చేయాల్సిందే.''

*

**చిరునామా:**
**ఎన్ కనకలత**
**ఎ.2, అరుణ్ రెసిడెన్సి**
**సుబ్బలక్ష్మి నగర్**
**విశాఖపట్నం-530016**
**సెల్: 9908064457**